

జానంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

శ్రీరంగాపురం, అక్టోబర్ 26: మండలంలోని జానంపేట గ్రామంలో బీఆర్‌ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. గురువారం సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. జానంపేటలో గడపగడపకూ తిరుగుతూ తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వనపర్తి పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య అంకం భాస్కర్



పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానిస్తున్న పీజీ కళాశాల అధ్యాపకులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 26: వనపర్తి పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య డాక్టర్ అంకం భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఆచార్య డాక్టర్ అంకం భాస్కర్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి 2004లో డాక్టరేట్ పట్టా పొందారు. తైవాన్, కెనడా దేశాల్లో సీనియర్ రిసెర్చ్ చేశారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యులుగా, అధ్యాపకులుగా పనిచేశారు. 2017–19వరకు పీయూ ఆఫీసర్‌గా, అడిషనల్ కంట్రోలర్‌గా , లైబ్రరీ కో–ఆర్డినేటర్‌గా వివిధ హోదాల్లో 2023 వరకు పనిచేసి ప్రస్తుతం వనపర్తి పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. 2002 నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలో పీజీ సెంటర్, బాధ్యతలు చేపట్టిన ఆచార్యల అంకం భాస్కర్‌ను కళాశాల అధ్యాపకులు పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధ్యాపకులు ఉన్నారు.

## వాసవీ ఆలయంలో పూర్ణాహుతి

పెబ్బేరు, అక్టోబర్ 26 : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ముగింపు కార్యక్రమంగా పెబ్బేరులోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పలు జంటల చేత హోమం నిర్వహింపజేశారు. అనంతరం అమ్మవారి శోభాయాత్ర కనుల పండుగగా నిర్వహించగా, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పాఠశాలలు, కళాశాలలు

వనపర్తి టౌన్, అక్టోబర్ 26: దసరా ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 13 నుంచి 25 వరకు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు 19 నుంచి 25 వరకు సెలవులు ప్రకటించింది. బుధవారంతో దసరా సెలవులు ముగియ డంతో గురువారం విద్యా సంస్థలు పునర్‌ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా 749 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉండగా అందులో ప్రాథమిక పాఠశాలలు 361, యూపీఎస్ పాఠశాలలు 58, ఉన్నత పాఠశాలలు 137 పాఠశాలలు ఉండగా మొత్తం 555 ప్రభుత్వ పాఠశాలల్లో బడిగంట మోగింది. అదేవిధంగా 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు కూడా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పాఠశాలలు తెరుచుకోగా విద్యార్థులు తక్కువగా హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెద్దమందడి, అక్టోబర్ 26: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం మండలంలోని జాతీయ రహదారి–44 బుర్రవాగు స్టేజీ వద్ద చోటుచేసుకున్నది. స్థానికులు కథనం ప్రకారం పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ హుక్ (75) బైక్‌పై కొత్తకోట నుంచి పెద్దమందడికి వెళ్తుండగా బుర్రవాగు స్టేజీ వద్ద కర్నూల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అబ్దుల్ హుక్ అక్కడిక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని ఎల్ అండ్‌టీ సిబ్బంది అంబులెన్స్‌లో వనపర్తి జిల్లా దవాఖానకు తరలించారు. ప్రమాదంపై ఎస్సై హరిప్రసాద్‌ను అడుగగా తమకేలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# సీఎం సభకు భారీగా తరలిన జనం

గోపాల్‌పేట, అక్టోబర్ 26 : జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడా మైదానంలో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు గోపాల్‌పేట, రేవల్లి మండలాల నుంచి బస్సులు, ఆటోలు, బైకులపై జనం భారీగా తరలివెళ్లారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు బైకులపై ర్యాలీగా వెళ్లారు. గిరిజన మహిళలు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. సభకు తరలివెళ్లిన వారిలో ఎంపీపీ అడ్డాకుల సంధ్య, సేనాపతి, జెడ్పీటీసీ మంద భార్గవి, బోర్ల భీమయ్య, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మధుసూదన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘుయాదవ్, వైస్ చైర్మన్ గువ్వల రాములు, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు తిరుపతియాదవ్, నారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ మం డల అధ్యక్షులు గాజుల కోదండం, రఘురామారావు, మహిళా కమిటీ అధ్యక్షురాళ్లు అనురాధ, శశికళ ఉన్నారు.

### పెద్దమందడి మండలం నుంచి..

పెద్దమందడి, అక్టోబర్ 26 : జిల్లాకేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. పార్టీ కండువాలు, క్యాపులు ధరించి బైకులు, ఆటోలు, బస్సుల్లో జిల్లా కేంద్రానికి బయల్దేరి వెళ్లారు.

### ఖిల్లాఘణపురం మండలం నుంచి..

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 26: జిల్లాకేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గురువారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గ అభ్యర్థి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని బలపర్చేందుకు చేపట్టిన ఈసభకు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఆటోలు, బస్సులు, బైక్‌లపై భారీగా తరలివెళ్లారు.

### పెబ్బేరు మండలం నుంచి..

పెబ్బేరు, అక్టోబర్ 26 : వనపర్తిలో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుంచి జనం భారీసంఖ్యలో తరలివెళ్లారు. మున్సిపాలిటీతో పాటు అన్ని గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ కార్యకర్తలు, సామాన్య ప్రజలు బైక్‌లు, బస్సులు, కార్లు, జీపుల్లో దండులా కదలివెళ్లారు. కొందరు మార్గమధ్యంలోనే భోజనాలు చేశారు. మహిళలు సైతం ముందుండి ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. గ్రామాల్లో సర్పంచులు, నాయకులు.. మున్సిపాలిటీలో చైర్‌పర్సన్, కౌన్సిలర్లు దగ్గరుండి జన సమీకరణలు నిర్వ హించారు.

### శ్రీరంగాపూర్ మండలంలో..

శ్రీరంగాపురం, అక్టోబర్ 26: జిల్లాకేంద్రంలోగురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మద్దతు తెలపడానికి సీఎం కేసీఆర్ సభకు యువకులు, మహిళలు స్వచ్ఛందంగా హాజరవుతున్నారన్నారు.



గోపాల్ పేట నుంచి ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్లిన బీ ఆర్‌ఎస్ నాయకులు



పెబ్బేరు మండలం ఈర్లదిన్నె గ్రామం నుంచి తరలివెళ్తున్న జనం



కంభాళాపూర్ నుంచి బైక్ ర్యాలీగా ప్రజా ఆశీర్వాద సభకు బయలుదేరిన బీఆర్‌ఎస్ నాయకులు



ఖిల్లా ఘణపురం మండలం నుంచి ప్రజా ఆశీర్వాద సభకు బయల్దేరి వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



పెద్ద మందడి మండలం నుంచి సీఎం సభకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## రెండో రోజూ కొనసాగిన విద్యుత్ ఉద్యోగుల ధర్నా

వనపర్తి,అక్టోబర్ 26: వనపర్తి సర్కిల్ విద్యుత్ ఉద్యోగులపై దౌర్జన్యానికి పాల్పడుతున్న విద్యుత్ కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరుతూ రెండోరోజు గురువారం సర్కిల్ ఆఫీస్ ఎదుట జాయింట్ యాక్షన్ కమిటీ వనపర్తి సర్కిల్ విద్యుత్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సివిల్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ సాయిచంద్ ప్రసాద్‌కు ఐదేండ్లుగా వినియోగదారుల బిల్లులు ఇచ్చే పనిని అప్పగించామని తెలిపారు. సదరు కాంట్రాక్టర్ ఇచ్చిన పనిని చేయకుండా విద్యుత్ సంస్థకు ఇబ్బంది కలిగిస్తున్నాడని, బిల్లులు చేసే కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అతని అక్రమాలకు అధికారులు సహకరించడంలేదని వారిని మానసికంగా వేధింపులకు గురి చేస్తుండం సరియైనది కాదని అతడిని ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టి అతని ద్వారా సంస్థకు వచ్చే డబ్బులను రికవరీ చేయాలని సూపరింటెండెంట్ ఇంజినీర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఈలు కొండయ్య, రాజయ్యగౌడ్, జేఏసీ నాయకులు సురభి, భాస్కర్‌రావు, వెంకటేశ్వర్లు, వరదరాజు, బాలాప్రతాప్, శ్రీనివాసులు, వెంకటస్వామి,రామకృష్ణ, సత్యం, రమేశ్‌బాబు, కవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరం విజయవంతం

వనపర్తి, అక్టోబర్ 26: మండలంలోని అంకూర్‌లో మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య, గర్భకోశ వ్యాధుల నిర్ధారణ క్యాంపును వికాస తరంగణి సహ కారంతో నిర్వహించినట్లు మండల పశువైద్యాధికారి ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, వనపర్తి ప్రాంతీయ పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. 83నల్లని, 4 తెల్లని పశువులకు వైద్యం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, గోపాల్‌పేట పశువైద్యాధికారి హరీశ్, సిబ్బంది చక్రవర్తి పాల్గొన్నారు.



అంకూర్ లో ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న పశువైద్యాధికారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ‘ 1 ’ లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
**Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**WANTED**

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీ ట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. **Call +91 9059899575, 9885781835, 9398226899**
NT-MBNR

★ **రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల** ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15–21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PLOT FOR SALE**

★ **కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్** ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**CHANGE OF NAME**

I, **ASMA** W/o **MOHAMMED ALI SHAREEF,** R/o H.No.1-10-12/8/5/B, Shah sahab gutta, Mahabubnagar Dist., T.S. - 509001, hereby announce that I have officially changed my name to **ASMA ALI** and date of birth 18-12-1998 For all future purposes.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794